జూబ్లీహిల్స్ బీజేపీదే

● పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతియాదవ్



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ ఓల్డుబోయినపల్లి డివిజన్ నాయకులు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతియాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం బోరబండ ఫేజ్-3లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ అమలు చేసిన సంక్షేమ పథకాలే బీజేపీని గెలిపిస్తాయని, దీపక్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు డేవిడ్, రమేష్, అరుణ్, అర్జున్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కేపీహెచ్‌బీలో కోటి కుంకుమార్చన

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఛత్రపతి ధర్మరక్షణ సేన ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కేపీహెచ్‌బీ భువన విజయం గ్రౌండ్‌లో సామూహిక లలితా సహస్రనామ కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు కర్ర వేణుగోపాల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, 2016 మంది మహిళాలచే కుంకుమ పూజ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణారావు, ఎంపీ ఈటల రాజేందర్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, బీజేపీ నాయకులు మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వేణుగోపాల్ కోరారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే సునీతను గెలిపిస్తాయి

● మాజీ కార్పొరేటర్ బాబూరావు



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బాబూరావు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలే మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని మాజీ కార్పొరేటర్ బాబూరావు అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా గురువారం ఎర్రగడ్డ డివిజన్ శివాజీనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభాకర్‌గౌడ్, దారాసింగ్, శ్రీనివాస్, భాస్కర్‌రావు, సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'మాకూ డీసీసీ అవకాశం ఇవ్వండి'

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష పదవి కోసం పదుల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. 'మాకు ఈ ఒక్కసారి అవకాశం కల్పించాల'ని పలువురు నాయకులు ఏఐసీసీ పరిశీలకురాలు అంజలిని కలిసినట్లు సమాచారం. అంజలిని కలిసిన వారిలో ప్రధానంగా కూకట్‌పల్లి నియోజకవర్గ నేతలు తూము వినయ్‌కుమార్, జిట్టా సునీల్‌కుమార్‌యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్‌తో చర్చించిన తర్వాతే డీసీసీ అధ్యక్షుడిని ఏఐసీసీ పరిశీలకురాలు అంజలి ప్రకటించనున్నట్లు సమాచారం.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

● మూసాపేట పీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్య



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సంధ్య

కూకట్‌పల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గుండెపోటుతో వచ్చే మరణాలను సరైన సమయంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని మూసాపేట పీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్య తెలిపారు. మూసాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సరైన సమయంలో గుండెపై ఒక పద్ధతి ప్రకారం సీపీఆర్ చేయడంతో రక్త ప్రసరణ సాఫీగా జరుగుతుందన్నారు. అదే సమయంలో నోటి ద్వారా ఆక్సిజన్ అందించడంతో కొన ఊపిరితో ఉన్న వారి ప్రాణాలు రక్షించే అవకాశం ఉందన్నారు. ఎవరైనా కార్డియాక్‌తో పడిపోతే వెంటనే 108కి కాల్ చేయలని సూచించారు. అనంతరం సీపీఆర్ చేసే విధానాన్ని విద్యార్థులకు చూపించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

● బీజేపీ రాష్ట్ర నేత రాజేశ్వర్‌రావు



నాగరాజును పరామర్శిస్తున్న బీజేపీ నేత రాజేశ్వర్‌రావు

బాలానగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అధైర్యపడొద్దు అండగా ఉంటానని నాగరాజుకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు భరోసానిచ్చారు. బీజేపీ బాలానగర్ సీనియర్ నాయకుడు ఎర్ర నాగరాజుగౌడ్ తండ్రి నర్సింహ గౌడ్ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాజేశ్వరరావు నాగరాజుగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

కొన..సాగుతున్న అభివృద్ధి పనులు

● ట్రాఫిక్‌కు అంతరాయం



మియాపూర్ మదీనగూడలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులు

మియాపూర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మియాపూర్, మదీనాగూడ డివిజన్లలో అభివృద్ధి పనులు వాహనదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఏడాది కాలంగా మియపూర్ మదీనగూడ, దీప్తిశ్రీనగర్, చందానగర్ ప్రాంతాల్లో జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజీ, వరదనీటి కాల్వ పైపలైన్ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఒక పక్క సర్వీస్ రోడ్డు గుంతలమయంగా మారింది. అదే రోడ్డుపై మట్టి కుప్పలు, పైపులు అడ్డదిడ్డంగా వేయడంతో దాదాపు 2 కిలోమీటర్ల మేర రోడ్డు అధ్వానంగా మారింది. జాతీయ రహదారి ఇరుకుగా మారడంతో ఈ ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ రద్దీ వేళల్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఇప్పటికైనా అభివృద్ధి పనులు వేగ వంతంగా పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రైవేటు హాస్టళ్లతో అవస్థలు!

- అర్ధరాత్రి నుంచి తెల్లవారే వరకు యువతీ యువకుల పచార్లు
- గల్లీలో ఇష్టానుసారంగా బైక్‌ల పార్కింగ్
- ఇదేమని ప్రశ్నిస్తే దాడులు
- హాస్టళ్ల తీరుపై అధికారుల మౌనం



కేపీహెచ్‌బీలో గల్లీల్లో పార్కింగ్ చేసిన వాహనాలను తరలిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

కేపీహెచ్‌బీకాలనీ/హైదర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఆసియా ఖండలోనే అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన కేపీహెచ్‌బీలో ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన ప్రైవేటు హాస్టళ్ల వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయి. కేపీహెచ్‌బీ, అడ్డగుట్ట సొసైటీ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు హాస్టళ్ల కారణంగా ఒకపక్క ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతుండగా, మరోపక్క రాత్రి 12 గంటల నుంచి తెల్లవారు జామున 4 గంటల వరకు గల్లీల్లో తిష్టవేస్తున్న జంటల వల్ల కూడా స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రిపూట తమ ఇంటి ముందు ఎందుకు నిలబడ్డారని ప్రశ్నించినందుకు కొందరు యువకులు స్థానికులపై దాడి చేసిన ఘటనలు కూడా జరిగాయి. సొంత ఇల్లు ఉన్న వారు ఇక్కడ నివాసం ఉండలేని పరిస్థితి నెలకొంది.

దాడులతో జనం బెంబేలు..

అర్ధరాత్రి రోడ్లపై ఎందుకు తిరుగుతున్నారని ప్రశ్నించినా, మా ఇళ్ల ముందు బైక్‌లను పార్కింగ్ చేయొద్దని వారించిన వారిపై కూడా దాడులు చేస్తున్నారు. గత నెలలో కేపీహెచ్‌బీలో వీరంగం సృష్టించిన వారిని పోలీసులు రోజంతా పీఎస్‌లో పెట్టడం సంచలనం సృష్టించింది. తాజాగా మంగళవారం అర్ధరాత్రి తర్వాత పార్కింగ్ విషయంలో కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-5లో ఓ జంటపై హాస్టల్స్‌లో ఉండేవారు దాడి చేయడం దుమారం రేపుతోంది. ఏ ఒక్క హాస్టల్‌కు పార్కింగ్ లేకపోవడంతో ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ వాహనాలు నిలపడం వల్లే సమస్యలు వస్తున్నాయని ధర్మారెడ్డి కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించి సదరు హాస్టల్ నిర్వాహకులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పార్కింగ్ లేకున్నా పట్టించుకునే వారేరి ?

హాస్టల్స్‌లో ఉండే వారిలో విద్యార్థులు, ఉద్యోగులు, స్వయం ఉపాధి కోసం వచ్చే వారు అధికం. టూ వీలర్స్ పార్కింగ్ కూడా లేకుండా చాలా మంది హాస్టళ్లను నడిపిస్తున్నారు. వీటిపై చర్యలు తీసుకోవాల్సిన జీహెచ్ఎంసీ రెవెన్యూ విభాగం లంచాలకు అలవాటు పడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ కూడా భవనం వాస్తవ విస్తీర్ణం ప్రకారం కాకుండా హాస్టల్ నిర్వాహకులు చెప్పిన విధంగా తక్కువ కట్టించుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇటీవల లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు ట్రాఫిక్ పోలీసులు అక్రమ పార్కింగ్‌లపె చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి సమయాల్లో గల్లీల్లో రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న బైక్‌లను కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పీఎస్‌కు తరలిస్తున్నారు.

అక్కడా ఇదే పరిస్థితి..!

కేపీహెచ్‌బీ ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1, ధనలక్ష్మి సెంటర్, టెంపుల్ బస్టాపు, ఏడోఫేజ్, తొమ్మిదోఫేజ్, శ్రీసాయినగర్, సర్దార్‌పటేల్‌నగర్, బాలాజీనగర్‌తో హైదర్‌నగర్ డివిజన్ అడ్డగుట్ట సొసైటీలో సుమారు 800కు పైగా హాస్టళ్లు ఉన్నాయి. హాస్టళ్లలో ఆత్మహత్యలు, గొడవలు, కొట్లాటలు నిత్యం జరుగుతున్నాయి. దీంతో ఎక్కడ సమస్య తలెత్తినా హాస్టళ్ల నిర్వాహకుల సంఘం వద్దకు వెళ్లాల్సి వస్తోంది. దీన్ని వారు క్యాష్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. హాస్టళ్ల నిర్వాహకుల కోసం ఓ పెద్ద వ్యవస్థే నడుస్తోంది. ఎవరు హాస్టల్ ఏర్పాటు చేయాలన్నా.. వారి అనుమతి తప్పనిసరి అంట. దీంతో జీహెచ్ఎంసీ, పోలీస్ ఇతరత్రా నామ్‌కే వాస్తేగా మారాయనే చర్చ జరుగుతోంది. హాస్టళ్ల సంఘం అధ్యక్ష పదవి కోసం ఎక్కువ మంది ప్రయత్నాలు చేస్తుంటారు.

సమస్యను జెడ్సీ దృష్టికి తీసుకెళ్లాం



హాస్టళ్లు ఉన్న గల్లీల్లో రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాలను స్టేషన్‌కు తరలిస్తున్నాం. అత్యవసర సమయాల్లో అంబులెన్స్, ఫైరింజన్ వంటివి వెళ్లేందు కూడా వీలు లేని విధంగా ద్విచక్ర వాహనానులను పార్కింగ్ చేస్తున్నారు. ఈ విషయంపై జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జెడ్సీ అపూర్వ్ చౌహాన్‌కు లేఖ రాశాం. డీసీ, టౌన్ ప్లానింగ్ అధికారులను పిలిచి హాస్టల్స్‌కు నోటీసులు ఇవ్వాలని జెడ్సీ ఆదేశించారు. మా వంతు బాధ్యతగా స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నాం. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే చర్యలు తీసుకుంటాం.

- జానయ్య- ఎస్‌హెచ్‌వో, ట్రాఫిక్ పీఎస్

లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడం



నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవు. గొడవలు, కొట్లాటలు జరగకుండా హాస్టళ్ల నిర్వాహకులు కూడా చూడాలి. సమస్య ఏదైనా ఉంటే పీఎస్‌లో సంప్రదించాలి. దాడి చేయడం అంటే చట్టాన్ని వారు చేతుల్లోకి తీసుకున్నట్టే. విద్య, ఉద్యోగం కోసం వచ్చిన యువత పోలీసు స్టేషన్‌కు, కేసులు, జైల్‌కు వెళ్లే పరిస్థితిని కొని తెచ్చుకోవద్దు. దాడులు వంటివి పునరావృత్తం కాకుండా రాత్రి సమయాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచేలా చర్యలు తీసుకుంటాం.

- రవికిరణ్ రెడ్డి, ఏసీపీ, కూకట్‌పల్లి

ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పదిలం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఎమ్మెల్యే కృష్ణారావును సన్మానిస్తున్న ఎరుకల సంఘం సభ్యులు

కూకట్‌పల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పదిలంగా ఉందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా గురువారం ఎమ్మెల్యేలు సునీతాలక్ష్మారెడ్డి, పల్లారాజేశ్వర్‌రావులతో కలిసి ఎర్రగడ్డ డివిజన్ శాస్త్రీనగర్‌లో కృష్ణారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బాకీకార్డులను పంపిణీ చేశారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎన్నికల హామీలపై నిలదీయాలని ఓటర్లకు వారు సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లవిమహేందర్‌యాదవ్, ఎర్రగడ్డ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

నిజాంపేటలో అలయ్‌బలయ్

బాలానగర్: ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బీఆర్ఎస్ ఫతేనగర్ సీనియర్ నాయకుడు కూతాడి రాములు ఆధ్వర్యంలో గురువారం నిజాంపేట ఎరుకల భవనంలో అలయ్‌బలయ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని కులాల వారికి సమాన అవకాశాలు కల్పించబడ్డాయన్నారు. ఎరుకల కులస్థులకు స్థలాన్ని కేటాయించడంతో పాటు భవనాన్ని ఎరుకలకు కానుకగా అందజేసిన ఘనత కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. అనంతరం సంఘం నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

● బస్తీ దవాఖానా వైద్యాధికారి డా.సంగీత



సామూహిక సీమంతంలో పాల్గొన్న గర్భిణులు

బాలానగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని రాజుకాలనీ బస్తీ దవాఖానా వైద్యాధికారి డా. సంగీత సూచించారు. 8వ జాతీయ పోషణ అభియాన్ మాసం ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం బాలానగర్ రాజుకాలనీ కమ్యూనిటీ హాల్‌లో గర్భిణీలకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోషకాహార లోపాన్ని నివారించి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో హస్మత్‌పేట్ సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప, సూపర్‌వైజర్లు శోభారాణి, విజయలక్ష్మి, ఐకేపీ కుమారి, మధులత, ఏఎన్ఎం రోహిణి, ఆశ, ఇందిరా, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో పోలీసుల తనిఖీ

● 28 బైకులు, ఆటో సీజ్



వాహనాల తనిఖీలో పాల్గొన్న డీసీపీ సురేశ్‌కుమార్, ఏసీపీ నరేశ్‌రెడ్డి, సీఐ నర్సింహారాజు తదితరులు

బాలానగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు బుధవారం రాత్రి 11 నుంచి గురువారం తెల్లవారుజాము 2 గంటల వరకు పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి పర్యవేక్షణలో రాజుకాలనీ, దుర్గామాతగుడి, గౌతమీనగర్ చౌరస్తా, బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా, గూడెన్‌మెట్ చౌరస్తాలో 85 మంది పోలీసులు 4 బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. 674 వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 28 ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను పోలీసులు సీజ్ చేశారు. అనంతరం డీసీపీ సురేశ్‌కుమార్, ఏసీపీ నరేశ్‌రెడ్డి, సీఐ నర్సింహారాజులు మాట్లాడారు. పాత నేరస్తులను గుర్తించడం, మద్యం, మాదక ద్రవ్యాలు, అక్రమ నగదు బదిలీ, అనుమానస్పద వ్యక్తుల కదలికలు, చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను నిరోధించడానికే ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

రాయదుర్గం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కలిగివుండాలని గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులు అన్నారు. గురువారం గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధి విప్రో జంక్షన్‌లోని కేంబ్రిడ్జి స్కూల్ 9వ వరగతి విద్యార్థులు, గచ్చిబౌలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గచ్చిబౌలి జంక్షన్‌కు విద్యార్థులను తీసుకువచ్చి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, రోడ్డు గుర్తులను అర్థం చేసుకోవడం, ద్విచక్రవాహనదారులు హెల్మెట్, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవడం వలన కలిగే ప్రయోజనాలను పోలీసులు వివరించారు. కార్యక్రమంలో గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ రాజీవ్‌గాంధీనగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు శ్రీనివాస్, నవీన్, సురేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన ఎస్కీ డైరెక్టర్



శారదకు పూలబొకే అందజేస్తున్న ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు

రాయదుర్గం: గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కీ) డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్‌రావు గురువారం తన బృందంతో కలిసి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నెరెళ్ల శారదను మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా సాధికారిత, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి సంయుక్త కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఎస్కీలో మహిళ అభివృద్ధి కేంద్రిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు రాష్ట్ర శారదను ఆహ్వానించినట్లు ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 23, వంకాయ 40, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 40, కాకరకాయ 31, బీరకాయ 38, క్యాబేజీ 23, బీన్స్ 45, క్యారెట్ 45, గోబిపువ్వు 30, దొండకాయ 23, చిక్కుడుకాయ 75, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 40, క్యాప్సికం 60, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 20, చామగడ్డ 21, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 55, లోబా 40, ఆ కాకరకాయ 85. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

జస్టిస్ గవాయ్‌పై దాడి అమానుషం

● జేఎన్‌టీయూ ఎస్సీ,ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ర్యాలీ




అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఆచార్యులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై ఇటీవల జరిగిన దాడిని ఖండిస్తూ జేఎన్‌టీయూ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అలాగే, ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్యాంపస్ ప్రధాన ద్వారం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం రెక్టార్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగ పదవుల్లో ఉండి దేశానికి సేవ చేస్తున్న ప్రతి ఒక్కరినీ గౌరవించాలన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ర్యాలీలో ఎస్సీఎస్టీ సెల్ కోఆర్డినేటర్ క్రాంతి కిరణ్, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు వసుమతి, సుష్మ బాలు నాయక్, రాంజీ, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పండుగకు ఊరెళ్తున్నారా.. జాగ్రత్త

హైదర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దీపావళికి ఊరికి వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలని కేపీహెచ్‌బీ సీఐ లక్ష్మీనారాయణ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ, ఇంటిలో, హాస్టల్‌లో విలువైన వస్తువులు, డబ్బులు, బంగారం, వెండి ఆభరణాలను బ్యాంక్ లాకర్‌లో భద్రపరుచుకోవాలన్నారు. ఇంటి ముందు తలుపులకు, ప్రధాన ద్వారాలకు సెంట్రల్ లాక్ సిస్టమ్‌తో పాటు సెక్యూరిటీ అలారం మిషన్ సెన్సార్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహనాలను ఇంటి, హాస్టల్ పార్కింగ్‌లోనే నిలపాలని, చక్రాలకు చైన్, సెంట్రల్ లాక్ సిస్టమ్ అమర్చుకోవాలన్నారు. టూవీలర్లకు జీపీఎస్ ట్రాకర్‌ను అమర్చుకోవాలని, సోషల్‌మీడియాలో ప్రయాణానికి సంబంధించి ఎలాంటి పోస్టులు పెట్టవద్దని సూచించారు. ఇంటికి తాళం వేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. వాచ్‌మెన్, సెక్యూరిటీలకు ఎప్పటికప్పుడు ఫోన్లు చేస్తూ అప్రమత్తం చేయాలని సీఐ ప్రజలకు సూచనలు చేశారు.



హఫీజ్‌పేట్ డివిజన్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్‌గౌడ్ జన్మదినం సందర్భంగా గురువారం మహిళలకు చీరలు, దివ్యాంగులకు వీల్ చైర్లు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. - మియాపూర్ (ఆంధ్రజ్యోతి)

అంబేడ్కర్ వర్సిటీలో నేడు, రేపు జర్నలిజంపై సెమినార్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రెండు రోజుల జాతీయ సెమినార్‌ను శుక్ర, శనివారాల్లో నిర్వహిస్తున్నట్లు సోషల్ సైన్సెస్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ వడ్డాణం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, 'కృత్రిమ మేధ యుగంలో జర్నలిజం భవిష్యత్తు: సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై ప్రముఖులు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.



ఎక్సైజ్ అధికారికి దరఖాస్తు అందజేస్తున్న దరఖాస్తుదారుడు

మద్యం దుకాణాలకు 1250 దరఖాస్తులు

● అత్యధికంగా నిజాంపేటలో ఓ షాపునకు 37

● రేపటితో ముగియనున్న గడువు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాలకు రెండు రోజులు గడువు ఉండటంతో దరఖాస్తులు ఊపందుకుంటున్నాయి. మేడ్చల్ జిల్లా యూనిట్ పరిధిలో ఉన్న 118 దుకాణాలకు ఇప్పటి వరకు 1250 దర ఖాస్తులు వచ్చాయి. గురువారం ఒక్క రోజే మధ్యాహ్నం వరకు 3 వందల ఆ దరఖాస్తులు వచ్చాయి. గత నెల 26 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తుండగా, ఈ నెల 18తో ఈ ప్రక్రియ ముగియనుంది. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌కు చెంది వ్యాపారులు సైతం మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెట్ ఫయాజుద్దీన్ తెలిపారు. మేడ్చల్ జిల్లా పరిధి లోని కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ కార్యాలయం పరిధి లోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జీఎస్ఎల్ (గజిట్)నెంబరు 72 షాపునకు అత్యధికంగా 37 దర ఖాస్తులు వచ్చాయన్నారు. మహిళలు కూడా ఆసక్తి చూపు తున్నారని, ఈ శుక్ర, శనివారాల్లో అత్యధికంగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ అంజలీ నింబాల్కర్

పార్టీ కోసం సమష్టిగా పనిచేయాలి

● ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ అంజలీ నింబాల్కర్, ఇందిర

దుండిగల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం కార్యకర్తలు సమష్టిగా పని చేస్తూ, రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేయాలని ఏఐసీసీ పరిశీల కులు డాక్టర్ అంజలీ నింబాల్కర్, సింగారపు ఇందిర అన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతన అధ్యక్షుడి ఎంపిక కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్‌హాల్‌లో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన డాక్టర్ అంజలీ నింబాల్కర్, సింగారపు ఇందిరలు మాట్లాడుతూ, పార్టీకి బాధ్యతతో పని చేసినప్పుడే పదవులు వస్తాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకా లను ప్రజల్లోకి తీసుకెళ్లిని పార్టీని మరింత అభివృద్ధి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తల సూచన మేరకే పార్టీ జిల్లా అధ్యక్షుల నియామకాలు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంతరెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి. ప్రభాకర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, పున్నారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.



శివకుమార్‌ను శాలువాతో సత్కరించిన పున్నారెడ్డి

ట్రాఫిక్ మార్షల్ శివకుమార్‌కు అభినందనలు

గాజులరామారం, అక్టోబర్ 16(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనదారుడిని బస్సు ప్రమాదం నుంచి కాపాడిన జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్ శివకుమార్‌ను ఎస్ పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సొంతిరెడ్డి పున్నారెడ్డి, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ నర్సింహారావు ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో గురువారం సన్మానించారు. అనం తరం పున్నారెడ్డి మాట్లాడుతూ, శివకుమార్ ప్రాణాలకు తెగించి రెప్పపాటులో జరగబోయే ప్రమాదం నుంచి ద్విచక్ర వాహనదారుడిని కాపాడటం గొప్ప విష యమన్నారు. శివకుమార్ ఒక ట్రాఫిక్ మార్షల్ డ్యూటీనే కాకుండా, అవసరమైన వారికి రక్తదానం చేయడం, మిగిలిపోయిన అన్నంను పేదవారికి పంచడం అభి నందనీమన్నారు. క్యార్యక్రమంలో ఎస్‌వీజీ నాయుడు, మరలింగ, పవన్, ముఖేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

చలో రాజ్‌భవన్‌ను జయప్రదం చేయాలి: సీపీఐ

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో అక్టోబరు 17న నిర్వహించనున్న చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. గురువారం షాపూ ర్‌నగర్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాజ్యాంగంలో 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన అక్టో బరు 18న తెలంగాణ బంద్‌కు సీపీఎం పూర్తి మద్దతు ఉంటుందన్నారు. కార్యక్ర మంలో మండల కమిటీ నాయకులు పసుల అంజయ్య, రావుల స్వాతి, వెంకయ్య, నాగభూషణం, ప్రసాద్ పాల్గొన్నారు.

చెత్తతో తిప్పలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 16 (ఆంధ్ర జ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని బాపూనగర్‌లో పారిశుద్ధ్య సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి శ్రీరాంనగర్ వెళ్లే రోడ్డులో ఉన్న ఖాళీ ప్లాటు సమీపంలో చెత్తను డంపింగ్ చేస్తున్నారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన సిబ్బంది రోజుల తరబడి పట్టించుకోకపోవ డంతో రోడ్డుపై చెల్లా, చెదురుగా పడిపోతోంది. దీంతో ఆ మార్గంలో వెళ్లే పాద చారులు, వాహనదారులు అవస్థలు ఇబ్బంది పడుతున్నారు. క్రమం తప్పకుండా చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుపై చెల్లా చెదురుగా పడిఉన్న చెత్త

గుంతలతో ప్రమాదకరంగా..

డీ పోచంపల్లి రహదారి



డీపోచంపల్లి సబ్ స్టేషన్ వద్ద ప్రమాదకరంగా ఉన్న గుంత



డీపోచంపల్లి రోడ్డులో మరో గుంత

దుండిగల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ నుంచి డొమ్మర పోచంపల్లి వైపు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలు పడి అధ్వా నంగా మారింది. దీంతో వాహన దారులు, పాదచారులు ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు భయాందోళన చెందుతున్నారు. సరిగ్గా విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రోడ్డు మరింత ప్రమా దకరంగా తయారైంది. నిత్యం ఈ రహదారి మీదుగా అధికారులు, పాలకులు ప్రతి చిన్న విషయానికి రాక పోకలు సాగిస్తుంటారు. కానీ ఈ రోడ్డును బాగు చేయాలి, గుంతలను పూడ్చించా లనే ఆలోచన వారికి రాకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. డీపోచంపల్లి లో అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నవారు ఉన్నారు. వీరు కూడా తమ పరపతిని ఉపయోగించి ఈ రోడ్డు బాగు చేయించేం దుకు కృషి చేయకపోవడం బాధాకరం. గతంలో మున్సిపల్ అధికారులు ఓ కాంట్రాక్టర్ ద్వారా తూతూ మంత్రంగా గుంత లను పూడ్చించారు. అయితే, ఈ మధ్య కురిసిన భారీ వర్షా లకు రోడ్ల పరిస్థితి యథాస్థితికి చేరింది. మున్సిపల్ అధికా రులు స్పందించి గండిమైసమ్మ నుంచి డొమ్మర పోచంపల్లి వైపు వెళ్లే రోడ్డుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించా లని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



స్పీడ్ బ్రేకర్ వద్ద ఏర్పడిన గుంతలో నిలిచిన మురుగు నీరు



రోడ్డు వెడల్పునా ఏర్పడిన గుంత



బస్తీలోని విద్యుత్ సమస్యలను పరిశీలిస్తున్న ఏఈఈ చైతన్య భార్గవ్

విద్యుత్ సమస్యలపై అధికారుల బస్తీబాట

గాజులరామారం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యల పరిష్కారంపై విద్యుత్ అధికారులు బస్తీబాట పట్టారు. గాజులరామారం సబ్‌స్టేషన్ విద్యుత్ ఏఈ చైత న్యభార్గవ్ సిబ్బందితో కలిసి గురువారం బాలయ్య బస్తీలో పర్యటించి స్థానికులను సమ స్యలు అడిగి తెలుసుకొన్నారు. బస్తీలో త్రిఫేజ్ లైన్, లోఓల్టేజీ, మీటర్ల సమస్యలు ఉన్నాయని స్థానికులు ఆయనకు తెలిపారు. అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని బస్తీవాసు లకు ఏఈ హామీఇచ్చారు. కార్యక్రమంలో బాలయ్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.నగేష్, కాలనీ సభ్యులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా..

అంబేడ్కర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణ



పాఠశాల సమీపంలోని పాడుబడిన గదిలో బీరు బాటిళ్లు



పిల్లలు ఆడుకునే స్థలంలో పెరిగిన పిచ్చిమొక్కలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లా పూర్ సర్కిల్ అంబేడ్కర్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిసరాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి. పాఠ శాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో సాయంత్రం సమ యంలో మందుబాబులు అక్కడ తిష్ట వేస్తున్నారు. మద్యం తాగి ఖాళీ సీసాలను అక్కడే ధ్వంసం చేస్తున్నారు. పాఠశాల పక్క నున్న శిథిల భవనంలో బీరు బాటిళ్లు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. అదే విధంగా పాఠశాలలో పిల్లల ఆడుకునే స్థలమంతా పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దీంతో పిల్లలు ఆటలు ఆడుకునేం దుకు ఇబ్బందిగా మారింది. మూత్రశాలలు కూడా సరిగా లేవని, ఉదయం వచ్చే సరికి పాఠశాల ముందు మద్యం సీసాలే కన్పి స్తున్నాయని విద్యార్థులు చెప్తున్నారు. అదే విధంగా పిచ్చి మొక్కల వల్ల పాములు వస్తున్నాయంటున్నారు. పోలీసులు నిఘా పెట్టడంతో పాటు విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రహ రీని నిర్మించి, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

హోటళ్ల నిర్వాహకుల నిర్వాకంతో ప్రమాదాలు

● యథేచ్ఛగా డ్రైనేజీలోకి వ్యర్థాలు

● మ్యాన్‌హోళ్లు పొంగి రోడ్డుపై చేరుతున్న మురుగు

● జారి పడుతున్న ద్విచక్ర వాహనదారులు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): హోటళ్ల నిర్వా హకులు అక్రమంగా డ్రైనేజీ పైప్‌లైన్లను కలుపుకొని, మురుగునీటితో పాటు వ్యర్థాలను కూడా వదలుతున్నారు. దీంతో మ్యాన్‌హోళ్లు పొంగి మురుగు నీరు, వ్యర్థాలు రోడ్డుపై పారుతుండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీన గర్ ప్రధాన రహదారిలోని నిజాం హోటల్ పక్కనే ఉన్న షాబారు హోటల్స్ నిర్వాహకులు వ్యర్థాలను డ్రైనేజీ పైప్‌ల్లోకి వదులుతున్నారని కొన్ని రోజులుగా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గురువారం ఉదయం ప్రధాన రహదారిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువతి మురుగునీరు, వ్యర్థాల వల్ల జారి కింద పడటంతో ముఖానికి, మోకాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రాంతంలో రెండు రోజుల కోసారి డ్రైనేజీ పొంగుతుండటంతో ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు జారి పడిపోతున్నారని స్థానికులు తెలి పారు. డ్రైనేజీలో వ్యర్థాలను పార బోయవద్దని చెప్తున్నా హోటల్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తు న్నారు. అధికారులు ఇప్పటికైనా డ్రైనేజీ పైప్‌లోకి వ్యర్థాలను వదు లుతున్న హోటళ్ల నిర్వాహకులు పై చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు, ప్రయాణికులు కోరుతున్నారు.



రహదారిపై పారుతున్న మురుగు నీరు



మురుగునీరు వల్ల బైక్ జారిపడి గాయపడ్డ యువతి

విద్యార్థులచే ప్రమిదల తయారీ

నిజాంపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మరో మూడ్రోజుల్లో రానున్న దీపావళి పండుగను పురస్క రించుకుని నిజాంపేటలోని ఓ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు తమ విద్యా ర్థులచే ప్రమిదలు తయారు చేయించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీపా వళి అంటేనే దీపాల వరుస అని అర్థం, ప్రమిదల్లో నూనె పోసి ఒత్తులు వెలిగి స్తారు. ప్రస్తుతం ట్రెండ్ అంతా ఆన్‌లైన్ హవా నడుస్తున్న తరుణంలో విద్యా ర్థులకు ఇలా ప్రమిదల తయారీని నేర్పించడం అభినందనీయమని స్థాని కులు పేర్కొన్నారు.





బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తున్న వారితో మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ పురుషోత్తమ్

బాణసంచా షాపులకు అనుమతులు తీసుకోవాలి

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): విజబుల్ పోలీసింగ్‌లో భాగంగా గుండ్లపోచంపల్లి , జీడిమెట్ల పైప్‌లైన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను మేడ్చల్ అడిషనల్ డీసీపీ పురుషోత్తమ్ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం పరిశీలించారు. దుకా ణాల వద్ద ఫైర్ సిలిం డర్లు, నీళ్ల డ్రమ్‌లు, ఇసుక, పొగతాగ కుండా చూసుకోవాలని పోలీసులు నిర్వాహ కులకు సూచనలు, సలహాలు చేశారు. దుకాణం ఏర్పాటుకు తప్పని సరిగా అను మతులు తీసుకోవాలని, తనిఖీ చేసినప్పుడు అనుమతులు లేకుంటే షాపులోని టపాసులను సీజ్ చేస్తామని, నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న రాఘవేంద్రగౌడ్

శారీరక దృఢత్వం పెంపునకు క్రీడలు దోహదం

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఐడీపీఎల్‌లో 19వ వార్షిక రాజీవ్‌గాంధీ స్మారక కీడా సమ్మేళనం బహుమతి పంపిణీ కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ తరఫున రాష్ట్ర నాయకుడు గొల్లా జాన్ ఆధ్వ ర్యంలో బహుమతులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఉమ్మడి రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కూన రాఘవేంద్రగౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీకుందన్ యాదవ్ హాజర య్యారు. క్రికెట్ టోర్నమెంట్‌లో ఎస్ఎస్‌కేకే కళాశాల మొదటి బహుమతిని, శ్రీవిద్యా కళాశాల రెండవ బహుమతి, ఎస్ జూనియర్ కళాశాల మూడవ బహుమతిని గెలుచుకొన్నాయి. ఈ సందర్భంగా రాఘవేంద్రగౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తి ని పెంపొందించేం దుకు, శారీరక, మానసిక దృఢతం పెంపునకు దోహదపడతాయన్నారు. ప్రతి సంవత్సరం రాజీవ్ క్రీడా సమ్మేళనాలు నిర్వహిస్తున్న గొల్ల జాన్‌ను పలువురు అభినందించారు. కార్యక్ర మంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు శివ, ఎస్ఎస్‌కేకే కళాశాల ప్రిన్సిపల్ సూర్యా చారి, సెక్రటరీ బాబు యునోస్, పీఈటి వీరేశం, ఎస్ఎస్‌యూఐ నాయకులు సాయి, కిరణ్, హరీష్, సాద్విక్, విద్యార్థులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం

కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

షాపూర్‌నగర్, అక్టోబర్ 16(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవ ర్గం(టీయూడబ్ల్యూజే) ఎన్నిక గురువారం సూరారం గ్రామంలోని వీవీపీ ఫంక్షన్‌హాల్‌లో జరి గింది. కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల్‌రాజ్ నేతృత్వంలో నిర్వహిం చారు. నూతన అధ్యక్షుడిగా గొల్లపల్లి దయాకర్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పి. సాయి బాబా, కార్యదర్శిగా రెడ్డిబోయిన మల్లేష్ యాదవ్, కోశాధికారిగా శర్మ, కార్యనిర్వాహక కార్య దర్శులుగా రణదేవ్, శేషారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్, ప్రవీణ్, నర్సింహులు, అన్వర్‌లను ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు జి. శేఖర్, కె. వెంకట్, నరేంద్రచారి, శ్రీనివాస్, గౌస్, ఉపాధ్యక్షులుగా సీతారామారావు, కల్కిమూర్తి, శ్రీధర్, సురేష్, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మణ్, గ్రంధాలు, సంతోష్, ఎండీ లియాఖత్ ఆలీ, నవీ న్‌రావు, నాగబాబులు ఎన్నికయ్యారు.

మానసికస్థితి సరిగాలేని వ్యక్తి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మానసిక స్థితి సరిగా లేక పోవడంతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరాబాద్ పోలీసుల కథ నం ప్రకారం... కొంపల్లిలోని ధీరా ధర్మ్ అపార్టుమెంట్, ఫ్లాట్ నెంబరు 407లో నివాసముంటున్న సాదిక్ మన్సూర్ మిస్సిరియా (45) నిరుద్యోగి. కొన్ని రోజులుగా మానసిక సమస్యతో బాధపడుతున్న ఇతను గురువారం మధ్యాహ్నం తన ఫ్లాట్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఉరేసుకొని మహిళ..

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకుంది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. గుజరాత్‌కు చెందిన గౌతమ్ చరణ్‌గాంధీ, ఆనందితా మోహిత (26) దంపతులు బతుకుదెరువు కోసం ఆరు మాసాల క్రితం వలస వచ్చి, కుత్బుల్లాపూర్‌ని అపర్ణ గ్రీన్ స్రైసెస్‌లో నివాసం ఉంటున్నారు. భర్త అపర్ణ గ్రీన్ స్రైసెస్‌లోనే పని చేస్తుండ గా, భార్య చిన్న పిల్లలకు కేర్ టేకర్‌గా పని చేస్తోంది. ఇలాఉండగా, ఆనందితా మోహిత బుధవారం అర్ధరాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

అంబేడ్కర్ వర్సిటీలో

నేడు, రేపు జర్నలిజంపై సెమినార్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రెండు రోజుల జాతీయ సెమినార్‌ను శుక్ర, శనివారాల్లో నిర్వహిస్తున్నట్లు సోషల్ సైన్సెస్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ వడ్డాణం తెలి పారు. గురువారం ఆయన మాట్లాడుతూ, 'కృత్రిమ మేధ యుగంలో జర్నలిజం భవి ష్యత్తు: సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై ప్రముఖులు ప్రసంగిస్తారని ఆయన తెలి పారు.

బాలానగర్‌లో పోలీసుల తనిఖీ

● 28 బైకులు, ఆటో సీజ్

బాలానగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరి ధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు బుధవారం రాత్రి 11 నుంచి గురువారం తెల్లవారు జాము 2 గంటల వరకు పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి పర్యవేక్షణలో రాజుకాలనీ, దుర్గామాతగుడి, గౌతమీనగర్ చౌరస్తా, బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా, గూడెన్‌మెట్ చౌరస్తాలో 85 మంది పోలీసులు 4 బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. 674 వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 28 ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను పోలీసులు సీజ్ చేశారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఆచార్యులు

జస్టిస్ గవాయ్‌పై దాడి అమానుషం

● జేఎన్‌టీయూ ఎస్సీ,ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ర్యాలీ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై ఇటీవల జరిగిన దాడిని ఖండిస్తూ జేఎన్‌టీయూ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అలాగే, ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్యాంపస్ ప్రధాన ద్వారం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం రెక్టార్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగ పదవుల్లో ఉండి దేశానికి సేవ చేస్తున్న ప్రతి ఒక్కరినీ గౌరవించాలన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ర్యాలీలో ఎస్సీఎస్టీ సెల్ కోఆర్డినేటర్ క్రాంతి కిరణ్, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు వసుమతి, సుష్మ బాలు నాయక్, రాంజీ, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేటు హాస్టళ్లతో అవస్థలు!

- అర్ధరాత్రి నుంచి తెల్లవారే వరకు యువతీ యువకుల పచార్లు
- గల్లీలో ఇష్టానుసారంగా బైక్‌ల పార్కింగ్
- ఇదేమని ప్రశ్నిస్తే దాడులు
- హాస్టళ్ల తీరుపై అధికారుల మౌనం


కేపీహెచ్‌బీలో గల్లీల్లో పార్కింగ్ చేసిన వాహనాలను తరలిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

కేపీహెచ్‌బీకాలనీ/హైదర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన కేపీహెచ్‌బీలో ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన ప్రైవేటు హాస్టళ్ల వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయి. కేపీహెచ్‌బీ, అడ్డగుట్ట సొసైటీ ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్ల కారణంగా ఒకపక్క ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతుండగా, మరోపక్క రాత్రి 12 గంటల నుంచి తెల్లవారు జామున 4 గంటల వరకు గల్లీలో తిష్టవేస్తున్న జంటల వల్ల కూడా స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రిపూట తమ ఇంటి ముందు ఎందుకు నిలబడ్డారని ప్రశ్నించినందుకు కొందరు యువకులు స్థానికులపై దాడి చేసి ఘటనలు కూడా జరిగాయి. ఈనేపథ్యంలో సొంత ఇల్లు ఉన్న వారు ఇక్కడ నివాసం ఉండలేని పరిస్థితి నెలకొంది.

దాడులతో జనం బెంబేలు..

అర్ధరాత్రి రోడ్లపై ఎందుకు తిరుగుతున్నారని ప్రశ్నించినా, మా ఇళ్ల ముందు బైక్‌లను పార్కింగ్ చేయొద్దని వారించిన వారిపై కూడా దాడులు చేస్తున్నారు. గత నెలలో కేపీహెచ్‌బీలో వీరంగం సృష్టించిన వారిని పోలీసులు రోజంతా పీఎస్‌లో పెట్టడం సంచలనం సృష్టించింది. తాజాగా మంగళవారం అర్ధరాత్రి తర్వాత పార్కింగ్ విషయంలో కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-5లో ఓ జంటపై హాస్టల్స్‌లో ఉండేవారు దాడి చేయడం దుమారం రేపుతోంది. ఏ ఒక్క హాస్టల్‌కు పార్కింగ్ లేకపోవడంతో ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ వాహనాలు నిలపడం వల్లే సమస్యలు వస్తున్నాయని ధర్మారెడ్డి కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించి సదరు హాస్టల్ నిర్వాహకులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పార్కింగ్ లేకున్నా పట్టించుకునే వారేరి ?

హాస్టల్స్‌లో ఉండే వారిలో విద్యార్థులు, ఉద్యోగులు, స్వయం ఉపాధి కోసం వచ్చే వారు అధికం. టూ వీలర్స్ పార్కింగ్ కూడా లేకుండా చాలా మంది హాస్టళ్లను నడిపిస్తున్నారు. వీటిపై చర్యలు తీసుకోవాల్సిన జీహెచ్ఎంసీ రెవెన్యూ విభాగం లంచాలకు అలవాటు పడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ కూడా భవనం వాస్తవ విస్తీర్ణం ప్రకారం కాకుండా హాస్టల్ నిర్వాహకులు చెప్పిన విధంగా తక్కువ కట్టించుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇటీవల లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు ట్రాఫిక్ పోలీసులు అక్రమ పార్కింగ్‌లపె చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి సమయాల్లో గల్లీల్లో రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న బైక్‌లను కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పీఎస్‌కు తరలిస్తున్నారు.

అక్కడా ఇదే పరిస్థితి..!

కేపీహెచ్‌బీ ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1, ధనలక్ష్మి సెంటర్, టెంపుల్ బస్టాప్, ఏడోఫేజ్, తొమ్మిదోఫేజ్, శ్రీసాయినగర్, సర్దార్‌పటేల్‌నగర్, బాలాజీనగర్‌తో హైదర్‌నగర్ డివిజన్ అడ్డగుట్ట సొసైటీలో సుమారు 800కు పైగా హాస్టళ్లు ఉన్నాయి. హాస్టళ్లలో ఆత్మహత్యలు, గొడవలు, కొట్లాటలు నిత్యం జరుగుతున్నాయి. దీంతో ఎక్కడ సమస్య తలెత్తినా హాస్టళ్ల నిర్వాహకుల సంఘం వద్దకు వెళ్లాల్సి వస్తోంది. దీన్ని వారు క్యాష్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. హాస్టళ్ల నిర్వాహకుల కోసం ఓ పెద్ద వ్యవస్థే నడుస్తోంది. ఎవరు హాస్టల్ ఏర్పాటు చేయాలన్నా.. వారి అనుమతి తప్పనిసరి అంట. దీంతో జీహెచ్ఎంసీ, పోలీస్ ఇతరత్రా నామ్‌కే వాస్తేగా మారాయనే చర్చ జరుగుతోంది. హాస్టళ్ల సంఘం అధ్యక్ష పదవి కోసం ఎక్కువ మంది ప్రయత్నాలు చేస్తుంటారు.

సమస్యను జడ్సీ దృష్టికి తీసుకెళ్లాం



హాస్టళ్లు ఉన్న గల్లీల్లో రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాలను స్టేషన్‌కు తరలిస్తున్నాం. అత్యవసర సమయాల్లో అంబులెన్స్, ఫైరింజన్ వంటివి వెళ్లేందు కూడా వీలు లేని విధంగా ద్విచక్ర వాహనానులను పార్కింగ్ చేస్తున్నారు. ఈ విషయంపై జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జెడ్సీ అపూర్వ్ చౌహాన్‌కు లేఖ రాశాం. డీసీ, టౌన్ ప్లానింగ్ అధికారులను పిలిచి హాస్టల్స్‌కు నోటీసులు ఇవ్వాలని జెడ్సీ ఆదేశించారు. మా వంతు బాధ్యతగా స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నాం. ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపితే చర్యలు తీసుకుంటాం.

- జానయ్య, ఎస్‌హెచ్‌వో, ట్రాఫిక్ పీఎస్

లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడం



నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవు. గొడవలు, కొట్లాటలు జరగకుండా హాస్టళ్ల నిర్వాహకులు కూడా చూడాలి. సమస్య ఏదైనా ఉంటే పీఎస్‌లో సంప్రదించాలి. దాడి చేయడం అంటే చట్టాన్ని వారు చేతుల్లోకి తీసుకున్నట్టే. విద్య, ఉద్యోగం కోసం వచ్చిన యువత పోలీసు స్టేషన్‌కు, కేసులు, జైల్‌కు వెళ్లే పరిస్థితిని కొని తెచ్చుకోవద్దు. దాడులు వంటివి పునరావృత్తం కాకుండా రాత్రి సమయాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచేలా చర్యలు తీసుకుంటాం.

- రవికిరణ్ రెడ్డి, ఏసీపీ, కూకట్‌పల్లి

అంబేడ్కర్ వర్సిటీలో నేడు, రేపు జర్నలిజంపై సెమినార్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రెండు రోజుల జాతీయ సెమినార్‌ను శుక్ర, శనివారాల్లో నిర్వహిస్తున్నట్లు సోషల్ సైన్సెస్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ వడ్డాణం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, 'కృత్రిమ మేధ యుగంలో జర్నలిజం భవిష్యత్తు: సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై ప్రముఖులు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.


రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శారదకు పూలబొకే అందజేస్తున్న ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన ఎస్కీ డైరెక్టర్

రాయదుర్గం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కీ) డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్‌రావు గురువారం తన బృందంతో కలిసి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నెరెళ్ల శారదను మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా సాధికారిత, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి సంయుక్త కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఎస్కీలో మహిళ అభివృద్ధి కేంద్రిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శారదను ఆహ్వానించినట్టు ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు తెలిపారు.


రాజీవ్ గృహకల్పలో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

తడి, పొడి చెత్తను వేరుగా అందించాలి

- శేరిలింగంపల్లి శానిటేషన్ ఎస్ఆర్పీ బాలరాజు

చందానగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఇంటి ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని శేరిలింగంపల్లి శానిటేషన్ ఎస్ఆర్‌పీ బాలరాజు ప్రజలకు సూచించారు. తడి, పొడి చెత్తపై రాజీవ్ గృహకల్పలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని, స్వచ్ఛ ఆటోలకు మాత్రమే అందజేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేసిన వారిపై జరిమానా, కేసులు నమోదయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, కార్మికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు

హైదర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ రాజీవ్‌గాంధీనగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శ్రీనివాస్, నవీన్, సురేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

● వీల్‌చైర్లు, చీరలు పంపిణీ



హఫీజ్‌పేట్ డివిజన్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్‌గౌడ్ జన్మదినం సందర్భంగా గురువారం మహిళలకు చీరలు, దివ్యాంగులకు వీల్ చైర్లు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- మియాపూర్ (ఆంధ్రజ్యోతి)

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

- మూసాపేట పీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్య


సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సంధ్య

కూకట్‌పల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గుండెపోటుతో వచ్చే మరణాలను సరైన సమయంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని మూసాపేట పీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్య తెలిపారు. మూసాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సరైన సమయంలో గుండెపై ఒక పద్ధతి ప్రకారం సీపీఆర్ చేయడంతో రక్త ప్రసరణ సాఫీగా జరుగుతుందన్నారు. అదే సమయంలో నోటి ద్వారా ఆక్సిజన్ అందించడంతో కొన ఊపిరితో ఉన్న వారి ప్రాణాలు రక్షించే అవకాశం ఉందన్నారు. ఎవరైనా కార్డియాక్‌తో పడిపోతే వెంటనే 108కి కాల్ చేయలని సూచించారు. అనంతరం సీపీఆర్ చేసే విధానాన్ని విద్యార్థులకు చూపించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

- బీజేపీ రాష్ట్ర నేత రాజేశ్వర్‌రావు

బాలానగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అధైర్యపడొద్దు అండగా ఉంటానని నాగరాజుకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు భరోసానిచ్చారు. బీజేపీ బాలానగర్ సీనియర్ నాయకుడు ఎర్ర నాగరాజుగౌడ్ తండ్రి నర్సింహ గౌడ్ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాజేశ్వరరావు నాగరాజుగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే గాంధీని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆల్విన్‌కాలనీ డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు


ఎమ్మెల్యే గాంధీని శాలువాతో సత్కరిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, యూత్ నాయకులు

ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు

హైదర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, యూత్ నాయకులు, ఆల్విన్‌కాలనీ డివిజన్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. ఏ సమస్య వచ్చిన తనను కలవవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకువచ్చి శేరిలింగంపల్లిని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు

- కాంగ్రెస్ తిరుణవేలి ఎంపీ రాబర్ట్ బ్రూస్


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రాబర్ట్‌బ్రూస్

చందానగర్/ హైదర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతం కష్టపడి పనిచేసే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ తిరుణవేలి ఎంపీ రాబర్ట్ బ్రూస్ అన్నారు. కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష నియామకంపై పార్టీ నాయకుల అభిప్రాయ సేకరణలో భాగంగా గురువారం చందానగర్ ఎంఎస్‌పీ కన్వెన్షన్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చల్ల నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ రాబర్ట్ బ్రూస్, నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు కోటంరెడ్డి వినయ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్‌రెడ్డి, మహిళ ఉపాధ్యక్షురాలు కల్పన, కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, శ్రీనివాస్, దొడ్ల వెంకటేష్‌గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమన్వయకర్త రఘునందన్‌రెడ్డి, టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

- బీసీ సంఘాల ఐక్యవేదిక


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్

గచ్చిబౌలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 18న నిర్వహించే సార్వత్రిక బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్‌యాదవ్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీ కులాలు, బీసీ సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. అన్ని పార్టీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనేందుకు మద్దతు తెలిపాయన్నారు.

బీసీ బంద్‌కు సగర సంఘం మద్దతు..

ఈ నెల 18న తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన బంద్‌కు తమ సంఘం తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్‌సగర తెలిపారు. గురువారం గచ్చిబౌలిలోని సగర సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. సమావేశంలో సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంజనేయులుసగర, చిలుక శ్రీనివాస్‌సగర, దిండి శేఖర్, సంయుక్త కార్యదర్శి గంగాధర్, సగర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

- బస్తీ దవాఖానా వైద్యాధికారి డా.సంగీత


సామూహిక సీమంతంలో పాల్గొన్న గర్భిణులు

బాలానగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని రాజుకాలనీ బస్తీ దవాఖానా వైద్యాధికారి డా. సంగీత సూచించారు. 8వ జాతీయ పోషణ అభియాన్ మాసం ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం బాలానగర్ రాజుకాలనీ కమ్యూనిటీ హాల్‌లో గర్భిణీలకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోషకాహార లోపాన్ని నివారించి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో హస్మత్‌పేట్ సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప, సూపర్‌వైజర్లు శోభారాణి, విజయలక్ష్మి, ఐకేపీ కుమారి, మధులత, ఏఎన్ఎం రోహిణి, ఆశ, ఇందిరా, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

పండుగకు ఊరెళ్తున్నారా.. జాగ్రత్త

హైదర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దీపావళికి ఊరికి వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలని కేపీహెచ్‌బీ సీఐ లక్ష్మీనారాయణ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ, ఇంటిలో, హాస్టల్‌లో విలువైన వస్తువులు, డబ్బులు, బంగారం, వెండి ఆభరణాలను బ్యాంక్ లాకర్‌లో భద్రపరుచుకోవాలన్నారు. ఇంటి ముందు తలుపులకు, ప్రధాన ద్వారాలకు సెంట్రల్ లాక్ సిస్టమ్‌తో పాటు సెక్యూరిటీ అలారం మిషన్ సెన్సార్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహనాలను ఇంటి, హాస్టల్ పార్కింగ్‌లోనే నిలపాలని, చక్రాలకు చైన్, సెంట్రల్ లాక్ సిస్టమ్ అమర్చుకోవాలన్నారు. టూవీలర్లకు జీపీఎస్ ట్రాకర్‌ను అమర్చుకోవాలని, సోషల్‌మీడియాలో ప్రయాణానికి సంబంధించి ఎలాంటి పోస్టులు పెట్టవద్దని సూచించారు. ఇంటికి తాళం వేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. వాచ్‌మెన్, సెక్యూరిటీలకు ఎప్పటికప్పుడు ఫోన్లు చేస్తూ అప్రమత్తం చేయాలని సీఐ ప్రజలకు సూచనలు చేశారు.


రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

రాయదుర్గం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కలిగివుండాలని గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులు అన్నారు. గురువారం గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధి విప్రో జంక్షన్‌లోని కేంబ్రిడ్జి స్కూల్ 9వ వరగతి విద్యార్థులు, గచ్చిబౌలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గచ్చిబౌలి జంక్షన్‌కు విద్యార్థులను తీసుకువచ్చి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, రోడ్డు గుర్తులను అర్థం చేసుకోవడం, ద్విచక్రవాహనదారులు హెల్మెట్, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవడం వలన కలిగే ప్రయోజనాలను పోలీసులు వివరించారు. కార్యక్రమంలో గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొన..సాగుతున్న అభివృద్ధి పనులు

- ట్రాఫిక్‌కు అంతరాయం


మియాపూర్ మదీనగూడలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులు

మియాపూర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మియాపూర్, మదీనాగూడ డివిజన్లలో అభివృద్ధి పనులు వాహనదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఏడాది కాలంగా మియపూర్ మదీనగూడ, దీప్తిశ్రీనగర్, చందానగర్ ప్రాంతాల్లో జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజీ, వరదనీటి కాల్వ పైపులైన్ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఒక పక్క సర్వీస్ రోడ్డు గుంతలమయంగా మారింది. అదే రోడ్డుపై మట్టి కుప్పలు, పైపులు అడ్డదిడ్డంగా వేయడంతో దాదాపు 2 కిలోమీటర్ల మేర రోడ్డు అధ్వానంగా మారింది. జాతీయ రహదారి ఇరుకుగా మారడంతో ఈ ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ రద్దీ వేళల్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఇప్పటికైనా అభివృద్ధి పనులు వేగ వంతంగా పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఆచార్యులు

జస్టిస్ గవాయ్‌పై దాడి అమానుషం

- జేఎన్‌టీయూ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ర్యాలీ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై ఇటీవల జరిగిన దాడిని ఖండిస్తూ జేఎన్‌టీయూ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అలాగే, ఐపీఎస్ అధికారి పూరాన్ కుమార్ ఆత్మహత్యపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్యాంపస్ ప్రధాన ద్వారం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం రెక్టార్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగ పదవుల్లో ఉండి దేశానికి సేవ చేస్తున్న ప్రతి ఒక్కరినీ గౌరవించాలన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ర్యాలీలో ఎస్సీఎస్టీ సెల్ కోఆర్డినేటర్ క్రాంతి కిరణ్, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు వసుమతి, సుష్మ బాలు నాయక్, రాంజీ, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.